**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ,**
**తేదీ : 13 మార్చి, 2018.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : 15వ ఆర్థిక సంఘం ప్రాతిపదికల నిర్ణయంతో రాష్ట్రానికి నష్టం – దాన్ని నివారించి, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని కోరుతూ....**

కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడానికి ఇచ్చిన నోటిఫికేషన్‌లో పేర్కొన్న అంశాలు దీర్ఘకాలంలో మన రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బదీసేవిగా వున్నాయి. కేంద్రం నుండి రాష్ట్రాలకు రావాల్సిన వాటాలను నిర్ణయించడానికి ఇప్పటి వరకు 1971 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకున్నారు. కానీ ఇప్పుడు ఆ పద్ధతి కాదని 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని ప్రతిపాదించారు. దీనివల్ల కుటుంబ నియంత్రణను జయప్రదంగా అమలు జరిపిన మన లాంటి రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుంది. రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ వి.భాస్కర్ అభిప్రాయం ప్రకారం ఐదేళ్ళలో 15వ ఆర్థిక సంఘం ప్రాతిపదిక మార్పుల వల్ల మన రాష్ట్రం 40వేల కోట్ల రూపాయలు కోల్పోతుంది. అంతటి ముఖ్యమైన మార్పులను రాష్ట్రాలతో సంప్రదించకుండానే కేంద్రం ఏకపక్షంగా చేయాలని చూస్తోంది. కేంద్ర చర్య వలన మన రాష్ట్రంతో పాటు ఇంకొన్ని రాష్ట్రాలకు కూడా అన్యాయం జరుగుతుంది. అందువలన 15వ ఆర్థిక సంఘం ప్రతిపాదిస్తున్న సవరణలన్నింటిపై సమగ్ర పరిశీలన జరిపి మన రాష్ట్ర ప్రయోజనాలను కాపాడడానికి కేంద్రంపై ఒత్తిడి తేవాలని కోరుతున్నాను. ఇందుకు అవసరమైతే ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను సంప్రదించి ఉమ్మడి కృషికి చొరవ తీసుకోవాలని కోరుతున్నాను.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి